





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 10, ఫిబ్రవరి 2026


## కార్పొరేషన్ ఎన్నికల్లో
# పొంగులేటికి బుద్ధి చెప్పండి

అభివృద్ధికి బిఆర్ఎస్ కు ఓటే యండి



- బిఆర్ అభ్యర్థుల గెలుపుతోనే సమస్యలు పరిష్కారం
- 76 జీవో ద్వారా పెండింగ్ లో ఉన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం
- సింగరేణి మెడికల్ బోర్డు అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తా
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారానే కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి తో పాటు సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వం మాజీ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ హయాంలోనే కొత్తగూడెం పట్టణ ఇళ్ల యజమానులకు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఖమ్మంలో కుళ్లిపోయిన
# మటన్ కలకలం!

- ఉస్థానికుల ఫిర్యాదుతో బయటపడిన గుట్టు
- ఉరంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు
- ఉ30 కేజీల చెడిపోయిన మటన్ స్వాధీనం
- జైలు, వివిధ హోటళ్లకు సరఫరా చేస్తున్నట్టు గుర్తింపు






ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్
ఖమ్మం నగరంలో కుళ్లిపోయిన మటన్ అమ్మకాలు జరగడం తీవ్ర కలకలం రేపింది. మూడో పట్టణ ప్రాంతంలోని మూడు బొమ్మల సెంటర్ వద్ద ఉన్న మస్తాన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న మటన్ షాపులో ఈ అక్రమ దందా బయటపడింది. స్థానికుల సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దుకాణంలో డీప్ ఫ్రిజ్‌లో దాచిపెట్టిన సుమారు 30 కేజీల కుళ్లిపోయిన మటన్‌ను అధికారులు గుర్తించారు.

## ప్రజా ఆశీర్వాదమే
# మా బలం

-ఎర్ర జెండా లేదన్న వాళ్ళు ఎందుకు హైరానా పడుతున్నారు
- ఎర్ర జెండానే పేదలకు అండ
- మేయర్ పీఠం మనదే
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) అహంకాం





# వైద్యంలోనే వై విద్యం ఉన్న
## డాక్టర్ కాపా కుటుంబం

-- ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి...
-- సేవను దాగుర్తించి గెలిపిస్తే మెరుగైన సేవ అందిస్తా...
-- ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన అభిమానులు.
-- 6వార్డు కౌన్సిలర్ గా పోటీచేస్తున్న డా.,చంద్రకళ
-- ముగిసిన ఎన్నికల ప్రచారం.

## కాంగ్రెస్ కి తగిన
# బుద్ధి చెప్పాలి

ఎంపీ వద్దిరాజు



కొత్తగూడెం, సూర్య, సూర్య (మేజర్ న్యూస్ ) - రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com

# వైద్యంలోనే వై విద్యం ఉన్న డాక్టర్ కాపా కుటుంబం

వైరా సూర్య ఆర్సీ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీగా పేదల పక్షాన పనిచేసే పార్టీగా ప్రతి ఒక్కరి మదిలో ఉన్న నానుడి ఆలోచన. దాంతోపాటు 20 ఏళ్లుగా వైద్య రంగంలో అడుగుపెట్టి ఎంతోమందికి పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ కాప మురళి కృష్ణ వారి సతీమణి డాక్టర్ చంద్రకళ ప్రతి ఒక్కరి మదిలో ఉన్న డాక్టర్లు.మానవసేవే మాధవ సేవగా భావించి వైద్యం కోసం హాస్పటల్ కు వచ్చిన వారి పరిస్థితి చూసి చలించి వైద్యరంగంలో "వై"విద్యశీ ఉన్న డాక్టర్ కాప వారి కుటుంబం సుమారు 17వేల మంది గర్భిణి పేషెంట్ల స్థితిగతులను ఆలోచించి తక్కువ ఖర్చుతో ఖమ్మం కార్పొరేట్ వైద్యానికి దీటుగా వైద్యం అందించి జిల్లాలోని రెండవ పొజిషన్లో ఉన్నది.కార్పొరేట్ వైద్యం తో పోటీపడి గ్రామీణ స్థాయి ప్రజలకు ఆస్థాయి వైద్యం అందించిన ఘనత ఆ ప్రాంత 6వార్డు ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామలలో వైద్యం అందుకున్న ప్రతి ఒక్కరి మదిలో ఉన్న సంగతి చెప్పేదానిలో అతిశయోక్తి లేదు.

డాక్టర్ కాప చంద్రకళ ఉన్నతమైన విద్యను అభ్యసించి సేవ చేస్తున్నారు. ఎంబీబీఎస్ గుంటూరులో పూర్తిచేసిన డాక్టర్ కాపా చంద్రకళ ప్రతిభావంతురాలుగా గుర్తింపు పొందినారు.,పీజీ వైజాగ్ ( విశాఖపట్నం) లోని ప్రభుత్వ కళాశాలలో ఆమె పూర్తి చేసి సారు. ఎండీ గైకానాలజిస్ట్ స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులుగా పెరుపొంది వైద్య సేవలతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు లైన్స్ ఐ కేర్ హాస్పిటలల్ ద్వారా ఎంతోమంది వికలాంగులకు వీల్ చైర్స్ అంతేకాకుండా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానానికి దూరమవుతున్న నిరుపేద కుటుంబాల విద్యార్థులకు సాంకేతిక విద్యను పెంపొందించాలని భావించి అనేక పేద విద్యార్థులకు ల్యాబ్ టాప్ లతో పాటు ఆర్థిక చేయూతను అందించారు.సేవ కార్యక్రమాలు చేయాలన్న ఆమెలో ఉన్న పట్టుదల,చేయాలనే దృఢ సంకల్పాన్ని పెంచుతూ ప్రజా ప్రతినిధులుగా ఉంటేనే అది సాధ్యమవుతుందని భావించిన ఆమెకు కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులతో ఆమెపై నమ్మకంతో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయుటకు అవకాశం కల్పించారన్నారు.

--నామినేషన్ వేసిన నాటినుండి ప్రచారంలో ముందంజ... డాక్టర్ కాప చంద్రకళ సోమవారం ప్రచారం చేయటం చివరి రోజు కావటం తో తను పోటీ చేసిన 6 వార్డులో జోరుగా ప్రచారం చేస్తూ తన చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రాంత ప్రజలను అభ్యర్థించారు.స్థానిక రాజాలు ఆమెకు బ్రమ్మరదం పట్టి ప్రచారంలో భాగస్వాములై జోరుగా ప్రచారం చేసారు.వార్డులో ఉన్న అనేక సమస్యలను తను దృష్టికి వచ్చిన వాటిపై స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, మన జిల్లా వాసులైన ముగ్గురు రాష్ట్ర మంత్రుల సహకారంతో మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆంధ్యత తనదేనని ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్, సన్న రేషన్ బియ్యం,రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయటం, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అందించిన విషయాన్ని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల ను ప్రజల వివరిస్తు అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తను పోటీ చేస్తున్న చేతి గుర్తు పై అత్యధికమైన మెజార్టీ ఓట్లు వేసి గెలిపించాలని పేద ప్రజలకు మరిన్ని సేవ చేసే భాగ్యం కల్పించాలని వార్డు ప్రజలకు,శ్రేయోభిలాషులకు, సానుభూతిపరులకు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంలో కుళ్లిపోయిన మటన్ కలకలం!

ఫ్రిజ్ తలుపు తెరవగానే భరించలేని దుర్వాసన రావడంతో ఆ మాంసం పూర్తిగా పాడైపోయినట్లు స్పష్టమైంది. అయినప్పటికీ ఎవరికి అనుమానం రాకుండా విక్రయాలు సాగిస్తున్నట్టు తేలింది. స్థానికుల కథనం ప్రకారం ఈ షాపు యజమాని గత కొన్ని ఏళ్లుగా ఇదే విధంగా వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అంతేకాక జిల్లా జైలుకు వారానికి ఒకసారి మటన్ సరఫరా చేసే కాంట్రాక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. నగరంలోని పలు పెద్ద హోటళ్లకు కూడా ఇక్కడి నుంచే మాంసం సరఫరా అవుతుండటంతో ఈ వ్యవహారం మరింత సంచలనంగా మారింది.

**అధికారుల తనిఖీలతో అసలు విషయం బహిర్గతం**

ప్రాంతవాసుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ నేతృత్వంలో ప్రత్యేక బృందం దుకాణాన్ని తనిఖీ చేసింది. తనిఖీల్లో చెడిపోయిన మటన్ నిల్వలను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకున్నారు. అధికారులు వచ్చారన్న విషయం తెలిసి నిర్వాహకుడు ముందుగానే మాంసాన్ని తొలగించే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. అయితే అక్కడే ఉన్న మహిళా జవాన్ అప్రమత్తంగా వ్యవహరించి అతని ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో అక్రమ వ్యవహారం పూర్తిగా బయటపడింది.

**రోగాల బారిన గొర్రెలు కూడా స్వాధీనం**

తనిఖీలు కొనసాగుతున్న సమయంలోనే నిర్వాహకుడికి సంబంధించిన మరో అక్రమం బయటపడింది. రోగాల బారిన పడిన మూడు గొర్రెలను ఆటోలో తీసుకువస్తుండగా అధికారులు గుర్తించి వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ గొర్రెలను కూడా మాంసంగా మార్చి విక్రయించే యత్నం చేస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నాసిరకం, కుళ్లిపోయిన మాంసం విక్రయించడం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని మండిపడ్డారు. నిర్వాహకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో స్థానికులు తోళ్ల రాకేష్, బొమ్మ ఉదయ్, దుర్గ తదితరులు కీలకంగా వ్యవహరించి అధికారులకు సమాచారం అందించారు. వారి చొరవతోనే ఈ అక్రమ దందా బయటపడిందని అధికారులు తెలిపారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా ఇలాంటి అమ్మకాలు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆహార భద్రత నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలి- ఎంపీ వద్దిరాజు




కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలి- ఎంపీ వద్దిరాజు

కాంగ్రెస్ 26 నెలల పాలనలో అభివృద్ధి పూర్తిగా అడుగంటిపోయిందని, సంక్షేమ కార్యక్రమాల జాడనే లేదన్నారు.ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం 10వ డివిజన్ బూడిదగడ్డలో సోమవారం ఉదయం పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను తూర్పారబట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో, ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల్ని పరిష్కరింఛడంలో, న్యాయం అందించడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు.ఆ పార్టీ నాయకులకు ప్రజల వద్దకు వచ్చే,ఓట్లడిగే కనీస హక్కు గానీ,నైతికత ఏ మాత్రం కూడా లేదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.ప్రజల సొమ్మును దోచుకున్న కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు వచ్చినప్పుడు బాకీ కార్డులు ముఖాన కొట్టి ఇచ్చిన హామీల అమలు ఏమైందంటూ గట్టిగా నిలదీయాలని ఎంపీ రవిచంద్ర కోరారు.రాష్ట్రాన్ని సాధించడమే కాక రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేసిన,పంట పెట్టుబడిగా రైతుబంధు ద్వారా 10వేల రూపాయలు,సాగు నీరందించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్, బీఆర్ఎస్ లకే మాత్రమే ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.హైదరాబాద్ నగరానికి ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేసీఆర్ ముఖం చూసి బీఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట డివిజన్ అభ్యర్థి వేల్పుల వీరమ్మ, ఆమె కుమారుడు, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ దామోదర్, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు,బొమ్మిడి రమాకాంత్ యాదవ్,నవతన్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ఆశీర్వాదమే మా బలం

—నికి ఆత్మీయతకి మధ్య పోటీ జరుగుతుందని, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని ఆత్మ గౌరవాన్ని నిలుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగాసోమవారం రామవరంలోని ఆరు డివిజన్లు, బర్మా క్యాంపు, ప్యూన్స్ బస్తి ఏ-పవర్ హౌస్ బస్తీ, గంగా బిషన్ బస్తీలో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎర్రజెండాది ఏముందిలే అంటూ అవాకులు చవాకులు పేలుతున్న వాళ్లు సిపిఐకి అందుతున్న ఆదరణను చూసి ఎందుకు హైరానా పడుతున్నారని అన్నారు. పాల్వంచ మొదలుకొని కొత్తగూడెం. సుజాతనగర్ వరకు ఉన్న కార్పొరేషన్ 60 డివిజన్లు ఎరుపు పసుపు రంగుల జెండాలతో రెపరెపలాడుతున్నాయని చెప్పారు. కార్పొరేషన్ కాకుండా చాలామంది అడ్డుకునేందుకు కుట్రలు పన్నారని, కానీ వారి ప్రయత్నాలను పటాపంచలు చేస్తూ ప్రభుత్వంతో కొట్లాడి కార్పొరేషన్ను ఏర్పాటు చేసుకున్నామని, తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందనుందన్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు చోటు చేసుకుంటాయని, పారిశ్రామిక, విద్య, వైద్యరంగాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగిస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ఎర్త్ యూనివర్సిటీ తీసుకొచ్చామని, ఈ యూనివర్సిటీలో చదువుకునేందుకు దేశ విదేశాల నుండి విద్యార్థులు శాస్త్రవేత్తలు తరలి రాబోతున్నారని తెలిపారు. సింగరేణి సౌజన్యంతో బస్టాండ్ ఏరియాలో రోడ్ల వెడల్పుతో పాటు నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్నామని, సింగరేణి కార్మిక సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి కార్మికుల శ్రేయస్సుకు ఎర్ర జెండా పాటు పడుతుందని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాల కోసం కార్మికులు కర్షకులు చేతివృత్తిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండానే అని ఈ వందేళ్ళ కాలంలో అది నిరూపితమైందని తెలిపారు. ప్రజా ఆశీర్వాదమే మనకు బలమని. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా సుపరిపాలనను స్వాగతించినట్లు అవుతుందని అన్నారు. కార్పొరేషన్ వ్యాప్తంగా చక్కటి ఫలితాలు రానున్నాయని, మేయర్ పీఠం మనదే అని చెప్పారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో పొంగులేటికి బుద్ధి చెప్పండి

76 జీవో ద్వారా పట్టణంలో సొంత ఇల్లు నిర్మించుకొని పట్టాల కోసం ఎదురుచూస్తున్న యజమానులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి ఎదురుచూస్తున్న విధంగా సొంత ఇంటిని నిర్మించుకునే కోసం రూ 10 లక్షల రుణాలు అందించే కార్యక్రమాన్ని కూడా చేపడతామన్నారు. జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి నుండి విడుదలవుతున్న డిఎంఎఫ్ కి నిధులు ఎటు వెళ్తున్నాయో కూడా సమగ్రంగా విచారణ చేపించి ఆ విషయంపై బహిర్గతం చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్ల నిర్మాణాలతో పాటు మంచినీటి సౌకర్యాన్ని కూడా మెరుగుపరిచేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. కొత్తగూడెం నడిబొడ్డును ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లే రహదారులను మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ 24 గంటలు ఉండే విధంగా చేస్తామని, మంచినీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని, కొత్తగూడెం నడిబొడ్డును ఆర్టీసీ బస్టాండ్ సమస్యను కూడా పరిష్కరించేందుకు తమ పార్టీ కార్పొరేటర్లు ప్రయత్నం చేస్తారని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న సొంత సమస్యను కూడా పరిష్కరింప చేస్తామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ ప్రతి ఏడాది నిర్వహించుకునే విధంగా సింగరేణి "డే" కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేకపోయారని ప్రశ్నించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబు మేళా పేరుతో బయట కంపెనీలను మాత్రమే ఆహ్వానించి సింగరేణి చెందిన ఓబి కంపెనీలను ఎందుకు ఆహ్వానించలేదన్నారు. కొత్తగూడెం బస్టాండ్ నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ రూ 1.8 కోట్లు మంజూరు చేసినప్పటికీ నేటికీ నిర్మాణాలు చేపట్టలేదని వ్యాఖ్యానించారు. పాల్వంచ పట్టణంలోని బస్టాండ్ ఏరియా డంపింగ్ సమస్య, శ్రీనివాస్ కాలనీ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే అటవీ శాఖ సమస్య, రోడ్ల నిర్మాణాలు పెండింగ్లో ఉన్న సమస్యలను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ల అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారం చేస్తామని వివరించారు.

# ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో నిషేధాజ్ఞలు అమలు: పోలీస్ కమిషనర్



ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం ( సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అదేవిదంగా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# అంగన్వాడి పాఠశాలలను పరిశీలించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు





దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అంగన్వాడి పాఠశాలల పర్యవేక్షణ కమిటీలో కీలక పాత్ర వహించి అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు అంగన్వాడి సంస్థల నుంచి వచ్చే ఫీడింగ్, గర్భిణీలకు ఇచ్చే పౌష్టిక ఆహారం ఇచ్చే పర్యవేక్షణ విషయంలో పూర్తి బాధ్యతలు నూతన సర్పంచ్ లకు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపేట 2, అర్బన్ కాలనీ కోత మిషన్ సెంటర్ లో గల అంగన్వాడీ కేంద్రాలను సోమవారం స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న చిన్నారుల హాజరు, ఫీడింగ్ పట్టికలను పరిశీలించారు చిన్నారులకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ఫీడింగ్ ను తప్పకుండా అమలు పరచాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని 40 రోజులపాటు విద్యార్థులు ఏర్పాటు చేసే అల్పాహారాన్ని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్వయంగా ఆయనే వడ్డించి పదవ తరగతి పరీక్షలలో మంచి విజయాలను సాధించి చదువుకున్న పాఠశాలకు ఉన్న ఊరుకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరం అర్జునరావు, ఉప సర్పంచ్ బొల్లి కొండ నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# విజయానికి చేరువలో 13వ వార్డు అభ్యర్థి దండు సారయ్య

## -అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో ముందంజ



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** -స్థానిక 13 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దండు సారయ్య (సారిక చౌదరి) అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో నిమగ్నమై ముందంజలో ఉన్నారు. గెలిస్తే 13వ వార్డులో నెలకొన్న సమస్యలన్నిటినీ పరిష్కరిస్తారన్నారు. గతంలో ఈ వార్డు కళాసి బస్తి లో ఉండేది. సింగరేణి కాలరీస్ సంస్థ ఓసి విస్తరణలో ఇండ్లను కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలో స్థలాలను ఇచ్చారు. ఆనాడు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి సింగరేణి మాట తప్పిందని, తాను ఎన్నికల్లో గెలిస్తే నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఉద్యమిస్తానని అన్నారు. అదేవిధంగా ఆనాడు సింగరేణి సంస్థ చేసిన వాగ్దానలో ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, పశువుల కొట్టం స్థలం తోపాటు ఇంకా అనేకమందికి ప్యాకేజీలు అందలేదని అన్నారు. ఈ ఎన్నికల్లో తాను చేస్తున్న ప్రచారంలో కొన్ని అడ్డంకులు వస్తున్నాయని అన్ని అమ్మవారు చూసుకొని తనను గెలిపిస్తారన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కోసం కృషి చేస్తానని, కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని సారాయ కోరారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని విత్తన, విద్యుత్ మార్కెట్ చట్టాలను ఉపసంహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి వర్గ సభ్యులు అవర్లపూడి రాము మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో సామ్రాజ్యవాద అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా స్వేచ్ఛ వాణిజ్య పంటల ఒప్పందాలను కుదుర్చుకొని ఎటువంటి సుంకాలు లేకుండా మన దేశానికి పెద్ద ఎత్తున పాల పదార్థాలు మొక్కజొన్న పత్తి సోయాబీన్ లాంటి పంటలు దిగుమతి అవుతాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ఇటువంటి ఒప్పందాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కమిటీ కార్యదర్శి కురసం ముత్యాలరావు, ఏఐకేయూఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, తామరాముడు, కుంజా కాంతారావు,సున్నం జగన్,సంజీవరావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు రేస్ లో "దాట్ల సందీప్"

- మన డివిజన్ అభివృద్ధి "కాంగ్రెస్" తోనే సాధ్యం
- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం
- కార్పోరేషన్ తొలివిజయం మనదే కావాలి
- డివిజన్ ప్రజల నాడి మా వైపే
- 17 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి దాట్ల సందీప్ ధీమా





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమమని, ఇప్పటికే ప్రజల నాడి స్పష్ట మవుతుందని, గెలుపురే-స్ లో తనే ఉన్నానని, 17వ డివిజన్ నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దాట్ల సందీప్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ఇంటింటికి ముమ్మరంగా తిరుగుతూ ప్రజలకు చేయబోతున్న అభివృద్ధి ని వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి లో 17వ డివిజన్ ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి ని చేసే తమను గెలిపించాలని తద్వారా డివిజన్ అభివృద్ధి సులభమవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం, అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రత్యేక నిధులతో అభివృద్ధి కి బాటలు వేస్తామన్నారు. ప్రతి వీధికి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులు, వీధి లైట్లు, తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం, పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, యువతకు నైపుణ్య శిక్షణ, మహిళల భద్రతకు బాధ్యత గా పనిచేస్తానన్నారు. కార్పొరేటర్ అంటే ఉద్యోగం లా కాకుండా, సేవకుడిగా ఉంటానని హామీ ఇచ్చారు. మీ సమస్యలు వినడానికి ప్రత్యేకంగా లేదా ఫోన్ ద్వారా అయిన అందుబాటులో ఉంటామన్నారు. నిజాయితీకి, అభివృద్ధికి ఓటు వేయాలని, మీ ఒక్క ఓటుతో మన వీధి, డివిజన్, మారుతుందని తద్వారా మన, మన పిల్లల భవిష్యత్తు మారుతుందని స్పష్టం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 17వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈసారి అవకాశం ఇవ్వండి. మీ సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## సిపిఐ వెంటే కార్పోరేషన్ ప్రజానికం

- కూనంనేని చేసిన అభివృద్ధిని గెలుపుబాటగా మార్చుకుందాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వెంటే కొత్తగూడెం కార్పొ రేషన్ పరిధిలోని ప్రజానికం ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం, పాల్వంచలోని పలు డివిజన్లలో చేపట్టిన రోడ్ షోకు అపూర్వ స్పందన లభిస్తోందని, సంఖ్యా సమస్య కారణంగా కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందామని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే వారిని కార్పోరేషన్కు పంపడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన సాగాలంటే కమ్యూనిస్టులతో మాత్రమే సాధ్యమన్నారు. కూనంనేని ఎంఎల్ఏగా గెలిచిన నాటి నుండి చేసిన అభివృద్ధిని గెలుపు మంత్రంగా మార్చుకుందామన్నారు. మోసపూర్తి వాగ్దానాలతో ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు కొందరు వస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలతో మమేకమయ్యే కమ్యూనిస్టుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో నెరేళ్ల రమేష్, బత్తుల నాగరాజు, యూసుఫ్, గెద్దాడు నగేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,పి సత్యనారాయణ చారి, తుమ్మ నర్సయ్య, గడ్డం ప్రభాకర్, మూడెత్తుల శ్రీను, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల అభివృద్దే ఐటీడీఏ లక్ష్యం



భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్)- గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా భద్రాచలం ఐటీడీఏ పనిచేస్తుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన దర్బార్ కార్యక్రమము నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను అధికారులు స్వీకరించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆయన సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.సోమవారం జరిగిన గిరిజన దర్బార్ కు వచ్చిన గిరిజనుల దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పోడు భూములు సమస్యలు, రైతుబంధు రుణాలు, పోడు భూములకు సంబంధించిన పట్టాల కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు మోటారు కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ట్రై కార్ సబ్సిడీ రుణాల కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, వితంతు, ఒంటరి మహిళ పింఛన్ల కోసం వివిధ అవసరాల అభివృద్ధి కోసం గిరిజనులు దరఖాస్తులు పెట్టుకున్నారని తెలిపారు.గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన కుటుంబాలకు విడతల వారిగా సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మధుకర్, ఈ ఈ, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి,ఆర్ సి ఓ,ఏ పి ఓ పవర్ వేణు, డా,సైదులు, ఏ డి ఎం డిఎం అండ్ హెచ్ ఓ, డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, పి వి టి జి అధికారి గన్యా,మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు నాడి నా వైపే... గెలిచేది నేనే

- మన డివిజన్ అభివృద్ధి "కాంగ్రెస్" తోనే సాధ్యం
- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం
- కార్పోరేషన్ తొలివిజయం మనదే కావాలి
- 16 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి శాంతదేవి





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమమని, ఇప్పటికే ప్రజల నాడి స్పష్ట మవుతుందని, గెలిచేది నేనేనని, 16వ డివిజన్ నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శాంతా దేవి (కన్నక్క) ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ఇంటింటికి ముమ్మరంగా తిరుగుతూ ప్రజలకు చేయబోతున్న అభివృద్ధి ని వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి లో 16వ డివిజన్ ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి ని చేసే తమను గెలిపించాలని తద్వారా డివిజన్ అభివృద్ధి సులభమవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం, అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రత్యేక నిధులతో అభివృద్ధి కి బాటలు వేస్తామన్నారు. ప్రతి వీధికి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులు, వీధి లైట్లు, తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం, పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, యువతకు నైపుణ్య శిక్షణ, మహిళల భద్రతకు బాధ్యత గా పనిచేస్తానన్నారు. కార్పొరేటర్ అంటే ఉద్యోగం లా కాకుండా, సేవకురాలిగా ఉంటానని హామీ ఇచ్చారు. మీ సమస్యలు వినడానికి ప్రత్యేకంగా లేదా ఫోన్ ద్వారా అయిన అందుబాటులో ఉంటామన్నారు. నిజాయితీకి, అభివృద్ధికి ఓటు వేయాలని, మీ ఒక్క ఓటుతో మన వీధి, డివిజన్, మారుతుందని తద్వారా మన, మన పిల్లల భవిష్యత్తు మారుతుందని స్పష్టం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 16వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈసారి అవకాశం ఇవ్వండి. మీ సేవకురాలిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**– అమెరికా సామ్రాజ్యవాద తో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య విద్రోహ ఒప్పందాన్ని రద్దు చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం**

**– సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

భారత్ అమెరికా సామ్రాజ్యవాదంతో చేసుకున్న విగ్రహం ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి యాడ్ మాన్యులకు లాభం చేకూర్చేలా ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోళ్లను తెచ్చింది వీటివల్ల కార్మికులు ఈఎస్ఐ పీఎఫ్ గ్రాడ్యుటి మరియు పెన్షన్ వంటి సామాజిక భద్రతకు దూరమవుతున్నారని, ఉద్యోగ భద్రత కరువైతున్నదని, వారు అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు వల్ల సామాన్యుల కు విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయని స్మార్ట్ మీటర్లు క్రాస్ సబ్సిడీ రద్దుతో రైతులను పేదలకు ఉచిత మరియు సబ్సిడీ విద్యుత్ ప్రమాదన పడుతుందని రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధం విద్యుత్ ఛార్జీలు మరియు కీలక విషయాలని రాష్ట్రాల అది కారులు తగ్గించి తన పట్టును పెంచుకుంటుందని విత్తన సవరణ బిల్లు వలన విత్తనాల దారులను నియంత్రించే అధికారం ప్రైవేట్ కంపెనీలు చేతుల్లోకి వెళ్లి బహుళ జాతి కంపెనీల పట్టు పెరుగుతుందని దాంతో సాగు ఖర్చు భారీగా పెరుగుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఏ. వెంకన్న, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు బీరెల్లి లాజర్, గంటా శ్రీను, అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి తాటి రాజు, ఒగ్గు నాగిరెడ్డి,దుంప రాఘవులు, సార కిషోర్, సున్నం రాజారావు, బొజ్జ వెంకటేశ్వరరావు, ప్రకాష్ రావు నెక్కొండ అలివేలు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి చేయూత

**– పుస్తకాలు, ఆర్థిక సహాయం అందజేత.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధికి ఆపరేషన్ అనంతరం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న గుండ్ర మోహన్ (కల్లూరు)అనే ఓ నిరుపేద విద్యార్థికి సోమవారం దాతల సహకారంతో పుస్తకాలు, ఆర్థిక సహాయం లభించింది. ఈ విద్యార్థి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతని ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు గుర్తించిన స్థానిక నవోదయ బుక్ స్టోర్ యాజమాని కొత్తూరు ప్రసాద్ డిగ్రీ స్టడీ మెటీరియల్ అందజేయగా, వైద్యఖర్చుల నిమిత్తం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విద్యార్థి తల్లిదండ్రులుకూలి పని చేస్తూ జీవిస్తున్నారు. బ్రెయిన్ ట్యూమర్ కు ఆపరేషన్ అనంతరం తనకు నెలకు రూ. 6000 వరకు మెడిసిన్స్ కు ఖర్చు కారణంగా ఆర్థిక ఇబ్బంది అవుతున్నట్లు తెలిపాడు. తనకు దాతలు సహకరించాల్సిందిగా కోరారు.

# ఉపాధ్యాయ గౌరవానికి చిరునామా పీఆర్ టియు టీఎస్

**– జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కులు, గౌరవం, ఆత్మగౌరవం కోసం పీఆర్ టియు టీఎస్ అంకితభావంతో పోరాడుతోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు పేర్కొన్నారు. పీఆర్ టియు టీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు ఆవిష్కరించారు. స్వర్గీయ సామినేని హిమవంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘ వ్యవస్థాపక సభ్యులు, ఉద్యమానికి మార్గదర్శకులైన సామినేని హిమంతరావు ఆశయాలను, సామల యాదగిరి కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయులుగా వివక్షకు గురైన పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా గౌరవప్రదమైన స్థాయికి తీసుకువచ్చిన సంఘంగా పీఆర్ టియు టీఎస్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ గౌరవమే లక్ష్యంగా, హక్కుల సాధననే శ్వాసగా సాగిన ఈ సంఘ ప్రస్థానం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.ఈ సమావేశానికి పీఆర్ పిఏ రాష్ట్ర అధ్యక్షులు కందుల వెంకట నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోత్కూరి మధు, జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వై.వి.), జిల్లా కార్యదర్శి పిల్లలమర్రి ఏడుకొండల రావు, ఏఐ ఎఫ్ టి ఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యులు గిలకత్తుల వెంకటరమణ, ఉపసంపాదకులు కె.వి. రమణ, 22 మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, పిఆర్టియు సంఘ సభ్యులు, గౌరవ రిటైర్డ్ పి ఆర్ టి యు కుటుంబ సభ్యులు పాల్గొని వేడుకను జయప్రదం గావించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కుల సాధనలో పీఆర్ టియు టీఎస్ పోషించిన పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. సమస్యల సాధనలో ముందుండి పోరాడే మొనగాడి సంఘం అని, ఉపాధ్యాయులను గౌరవప్రదమైన స్థాయికి తీసుకువచ్చిన ఘనత ఈ సంఘానిదేనని కొనియాడారు. ఉపాధ్యాయ ఉద్యమంలో నిలకడ, నిరంతరత్వం, వ్యూహాత్మక పోరాటం సంఘం ప్రత్యేకతలని స్పష్టం చేశారు. పీఆర్ పిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోత్కూరి మధు మాట్లాడుతూ, ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా, ఏ ఒక్క వర్గ ప్రయోజనాలకు పరిమితం కాకుండా, విద్యావ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరి సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కార దిశగా ముందుకు సాగుతున్న ఏకైక సంఘం పీఆర్ టియు టీఎస్ అని తెలిపారు. ఈ స్వతంత్ర ధోరణే సంఘాన్ని మరింత బలంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు.పీఆర్ పిఏ జిల్లా కన్వీనర్ వైవి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సంక్షేమమే శ్వాసగా, అనుక్షణం వారి సమస్యల పరిష్కారానికి పనిచేసిన ఘన చరిత్ర పిఆర్టియు కే సొంతమన్నారు. ఉపాధ్యాయుల విశ్వాసమే ఈ సంఘానికి అసలైన బలమని అన్నారు.నేడు 70 వేలకుపైగా క్రియాశీల సభ్యులతో, రాష్ట్రంలోని అన్ని మండలాల్లో కార్యవర్గాలను ఏర్పాటు చేసుకుని,మండల, జిల్లా--రాష్ట్ర కార్యవర్గాల సమన్వయంతో సమస్యల సాధనలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతొందని అని తెలిపారు.ఏఐ ఎఫ్ టి ఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాద్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంఘంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంఘం, 1971 నుంచి నేటి వరకు “ఇంతింతై వటుడింతై” అన్నట్లు నిరంతరం విస్తరిస్తూ, బలపడుతూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్గీయ శ్రీసామినేని హేమంతరావు కుమారుడు సామినేని రమేష్ దంపతులు, కుమార్తె ద్రౌపది దంపతులు, కుటుంబ సభ్యులు హాజరై నివాళులర్పించారు. వారి ఆశయాలను గుర్తు చేసుకున్నారు. సంఘ నిర్మాణంలో హిమవంతరావు ఎదుర్కొన్న కష్టాలను వివరించారు. భారీ సంఖ్యలో పిఆర్టియు అభిమానులు హాజరై పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకుంటూ పి ఆర్ టి యు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్న నినాదాలతో సభా ప్రాంగణమంతా ప్రతిధ్వనించింది.

# సమ్మెను జయప్రదం చేయండి..

**– నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్.**

**– సింగరేణి కార్మిక వర్గానికి జేఏసీ నాయకుల పిలుపు.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్;**

స్థానిక సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి ప్రాంగణంలో ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సింగరేణి ఐక్య కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ , నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె లో సింగరేణి కార్మికులు , కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు త్యాగ రాజన్ , తీగల క్రాంతి కుమార్ , సూర్య ప్రకాష్ , బుగ్గ సుధాకర్ , ప్రసాద్ లు కార్మికులకు పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చిందని , ఇట్టి లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుంచి అమలు చేయడం కోసం పరిశ్రమల యాజమాన్యాలు ప్రయత్నాలు చేస్తున్నారని వారుఆంోపించారు. కొత్త లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను హరిస్తాయని , కార్మిక వర్గం కు నష్టం జరిగే ఇట్టి లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చాయని కనుక సింగరేణి లో కూడా సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తిరుమల రావు , రమేష్ , మోహన్ , దొడ్డ పల్లి రమేష్ , అజయ్ , సుభాని , రత్న కుమార్ , రామకృష్ణ , నాగేష్ , వెంకటేశ్వర్లు , కృష్ణ , అశోక్ , వినయ్ ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగులు పాల్గొన్నారు

# మునిసిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం...

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**–నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని కలెక్టర్ అన్నారు.ఫిబ్రవరి 9న సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 295 పోలింగ్ అధికారులు, 295 ఏపీఓ, 910 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 26 మంది జోనల్ అధికారులు, 38 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 12 వీఎస్ టీ, 12 వీవీటీ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏ ఇఓ లు, 10 అకౌంటింగ్స్ బృందాలు ఏర్పాటుచేశామన్నారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 56 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ కి పెద్ద తండా లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మున్సిపాలిటీకి ఖాజీపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా మున్సిపాలిటీకి వైరాలోని వెటర్నరీ ఆసుపత్రి, సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటీ లో 28830, మధిర లో 25679, వైరా లో 24689, ఏదులాపురం లో 45256, కల్లూరు మునిసిపాలిటీ లో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. పోలింగ్ నిర్వహణకు సత్తుపల్లి లో 47, మధిరలో 44, వైరాలో 41, ఏదులాపురం లో 69, కల్లూరు లలో 40 మొత్తంగా 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు....

**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**–మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించామన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**– సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**

**– మహాశివరాత్రి జాతరకు అధికారులతో సమీక్ష సమావేశం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం నీలాద్రిలో జరగబోయే మహాశివరాత్రి జాతరపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. నీలాద్రిలో మహాశివరాత్రి రోజున జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్షించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాశివరాత్రి రోజున శివ దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీస్, రెవెన్యూ, సింగరేణి, ఫైర్, ఫారెస్ట్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఈవో రజనీకుమారి, తాసిల్దార్ వీరభద్ర నాయక్, ఎంపీడీవో అన్నపూర్ణ, వి.ఎం బంజర ఎస్సై కే వెంకటేష్, సింగరేణి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, ఇతర శాఖల అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# గంగోత్రి టు రామేశ్వరం సాష్టాంగ యాత్ర

**– పరమేశ్వరుని పరమ భక్తుడు ఉపేంద్ర దాస్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

బీహార్ కి చెందిన పరమేశ్వరుడి పరమ భక్తుడు సాష్టాంగ యాత్ర చేపట్టి తన శివ భక్తిని చాటు కున్నాడు. బిహార్ రాష్ట్రం బాకా జిల్లా దూదనియ గ్రామానికి చెందిన ఉపేంద్ర దాస్ అనే శైవ భక్తుడు హిమాలయాలలోని గంగోత్రి నుండి తమిళనాడులోని రామేశ్వరం వరకు సాష్టాంగ పడి లేస్తూ (సాష్టాంగ యాత్ర) చేపట్టారు. సోమవారం మధ్యాహ్నానికి వి.ఎం బంజర్ చేరుకున్నాడు. యాత్ర మొదలు పెట్టిన రోజు నుండి సోమవారం వి.ఎం బంజర్ చేరుకునే రోజుకి 2 సంవత్సరాల 18 నెలలు కాలం పట్టింది. ఆరు రాష్ట్రాలు సాష్టాంగ పడుతూ తమిళనాడులోని రామేశ్వర ంలోని శివ దర్శనార్థం సాష్టాంగయాత్ర దీక్షకు పూనుకున్నారు. వి.ఎం బంజర్ లోని ప్రజలు ఆయన భక్తికి, దీక్షకు చేతులెత్తి నమస్కరించారు.

# వేద పాఠశాలలో గ్రాస్ అందజేత

**వైరా సూర్య ఆర్సీ:**



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ మనవడు యక్షిత్ సౌర్య పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాలలో ఉన్న గోశాలకు సోమవారంగ్రాస్ అందించారు అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్ దంపతులు గోశాలలో గోపూజ నిర్వహించారు అనంతరం వేద పండి తులు దుర్భాకుల కుమార శర్మ వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలోరీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ కన్యధారి హనుమాయమ్మ పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు.....

**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**–దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మునిసిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు ఈ నెల 11 (పోలింగ్ రోజున) వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న పోలింగ్ జరిగే ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ పరిధి ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు ఫిబ్రవరి 10న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 10 ఫిబ్రవరి 2026

# మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

-ఎన్నికల విధుల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి ,-ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి

-ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఫిబ్రవరి 11న జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్, పెద్దతండాలోని ప్రియదర్శని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ సెంటర్ల లను కలెక్టర్ అనుదీప్ తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిబ్రవరి 10న ఎన్నికల సిబ్బందికి అందించే సామాగ్రి పంపిణీకి ముందస్తు ప్రక్రియనుపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా విధంగా వాహనాల ఏర్పాట్లుతో రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటూ, సమయానికి అనుగుణంగా సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పెద్ద మున్సిపాలిటీ అయిన ఏదులాపురం నందు ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం సెంటర్ కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే ఉండేలాగా చర్యలు చేపట్టాలని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్ట్రాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రిటర్నింగ్ అధికారి నవీన్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడీవో లు సురేందర్, ఎర్రయ్య, మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

-చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!

- కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం

- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'







**ఏదులాపురం : సూర్య మేజర్ న్యూస్ :**

"రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపు లకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు.

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**దందాలకు కాలం చెల్లింది..**

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

**అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?**

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్ళ అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

**ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు..**

లివచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటెనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## నగలు దొంగిలించిన మహిళ అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**తిరుమలయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో 2025 డిసెంబర్ నెల 22వ తారీఖున చల్లా వసంత ఇంట్లో పట్టపగలు దొంగలు పడి ఇంట్లో ఉన్న బీరువాలో మూడు తులాల స్వాతి హారం దొంగలించుకొని పోవడం జరిగిందని చల్లా వసంత ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా అనుమానంగా ఉన్న కొంతమందిని విచారించడం జరిగింది. అట్టి విచారణలో అదే గ్రామానికి చెందిన మహిళ పసల మమత భర్త పేరు ఉప్పలయ్య.... అను ఆమె తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. తాను దొంగలించిన సొత్తును సోమవారం పోలీస్ స్టేషన్ నందు అప్పజెప్పడం జరిగింది. అట్టి చోరీ అయిన బంగారు స్వాతి హారం విలువ సుమారు మూడు లక్షల రూపాయల గల దానిని స్వాధీనపరుచుకొని నేరస్తురాలిని అరెస్టు చేసి, ఈరోజు కోర్టు నందు హాజరు వచ్చినట్లు తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ తెలిపారు.

## సవరణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామ సర్పంచ్ మోర అనిల్ రెడ్డి యాడ్ సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ లో ప్రచురితమైంది. ఈ యాడ్‌లో సర్పంచ్ మోర అనిల్ ఫోటో వెనుక బిఆర్ఎస్ పార్టీ బ్యాక్‌గ్రౌండ్‌తో పాటు పార్టీ నాయకుల ఫోటోలు కనిపించడం జరిగింది. ఇది కేవలం తిరుమలాయపాలెం మండల సూర్య పత్రిక రిపోర్టర్ క్యాలెండర్ డిజైన్ చేసే సమయంలో పొరపాటు న జరిగిన తప్పిదం గా మండల ప్రజలు భావించి గలరు. ఈ పొరపాటును గుర్తించిన వెంటనే ఆ క్యాలెండర్ లను వెనుకకు తీసుకొని సర్పంచ్ మోర అనిల్ ఫోటోను కాంగ్రెస్ పార్టీ బ్యాక్‌గ్రౌండ్‌తో యాడ్ ను సరిచేసి క్యాలెండర్లను రీ ప్లేస్ చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఈ నా పొరపాటును వేరే భావనతో కాకుండా సహృదయం సహకరించి ఆదరిస్తారని మనవిచేస్తూ మీ తిరుమలాయపాలెం రిపోర్టర్.

# ప్రచారంలో విజయం వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ

**– 10, 49వ డివిజన్లలో కనుకుంట్ల దంపతులు విస్తృత ప్రచారం**

**– ఇంటింటి ప్రచారంలో వారికి వారే సాటి అన్నట్లుగా ప్రచారం**





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్ని కల్లో 10, 49 డివిజన్ నుంచి ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కనుకుంట్ల కుమారస్వామి, ఆయన సతీమణి కనుకుంట్ల వెంకటరమణాల విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ,10,డివిజన్లో కనుకుంట్ల వెంకటరమణ, 49 కనుగుంట్ల కుమార్ విస్తృతంగా ప్రచారం నిర్వహించి తమను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ప్రజలకు హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, కార్పొరేషన్ అభివృద్ధి జరగాలన్న కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు ప్రజలు సహకరిం చాలని కోరారు. తొలిసారిగా ఏర్పాటు అయిన కొత్తగూడెం కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధిక సంఖ్యలో నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. 10, 49 డివిజన్లో తనను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించడం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ద్వారానే కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్య, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేషన్ లో నెలకొన్న ప్రతి సమస్యను ముగ్గురు మంత్రుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అప్సర్ యూసఫ్, టౌన్ ప్రెసిడెంట్ మైనార్టీ గౌస్ మొయినుద్దీన్, టిపిసిసి సభ్యులు జె బి శౌరి, మైనార్టీ నాయకులు చుంచుపల్లి మాజీ మండల కోఆప్షన్ ఆరిఫ్ ఖాన్, మైనార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఫక్రోద్దీన్ ,ఎండీ. ఖలీల్, యూత్ అధ్యక్షుడు నయీం, ఎండి గయాసుద్దీన్ ఎండి ఉస్మాన్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ ప్రజలందరి అండదండలే శ్రీరామరక్ష.. గెలుపు తథ్యం

**– ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ అభ్యర్థి భాగ్యలక్ష్మి**

**– వీధి వీధిన మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు**





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా 54 వ డివిజన్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పల్లపోతు భాగ్యలక్ష్మి ప్రజల అండదండలే శ్రీరామరక్ష అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు . సోమవారం డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పలు బసీల్లో పాదయాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన భాగ్యలక్ష్మిని తమ ఇంటి ఆడపడుచుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తొలిసారిగా కార్పొరేషన్లకు జరుగుతున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సమస్యలను పరిష్కరిస్థానాన్ని హామీ ఇచ్చారు. అంతేగాక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సూచనలు మేరకు డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలను మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే సాంబశివరావు దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. 54 వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ ఉర్దూగర్ డైరెక్టర్లకు యాకూబ్ పాషా, గౌస్ పాషా, డాక్టర్ హఫీస్, ఇర్ఫాన్ అలీ, జహంగీర్ పల్లపోతు సాయిబాబు, మంచి కంటి వెంకయ్య,లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా వీడ్కోలు పార్టీ

**– ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు మరియు ప్రిన్సిపల్ వాణి మేడం**



**వైరా సూర్య ఆర్సి:––**
స్థానిక వైరా వాణి వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు మరియు ప్రిన్సిపల్ లివాణి మేడం మాట్లాడుతూ మన పాఠశాల ప్రారంభించిన 20 సంవత్సరాలు కాలం నుండి పదవ తరగతి విద్యార్థులు అద్భుతమైన ఉత్తీర్ణత సాధించారని అలాగే ఈ సంవత్సరం కూడా మంచి ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వీడ్కోలు పార్టీ అంటే ఈ పాఠశాల వదిలి వెళ్లిపోవడం కాదని మీ జ్ఞాపకాలు మీరు మాపై చూపించినటువంటి గౌరవ మర్యాదలు ఎల్లప్పుడూ మాతోనే ఉంటాయని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు అలాగే వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేసిన తొమ్మిదవ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమంలో గాయని బేగం మేడం, కొరియోగ్రాఫర్స్ ఆర్కె, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ మార్కులు సక్రమేనా...

**–పదో తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ఇంటర్నల్ మార్కుల నిర్ధారణ కు ప్రత్యేక బృందాలు పరిశీలన చేపట్టారు. సోమవారం మండలు లోని రెండు బృందాలు గా తనిఖీలు చేపట్టారు. రాజేశ్వరపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు,మరో బృందం వెంకటయ్య ల ఆధ్వర్యంలో పరిశీలన లేవట్టారు.ఇంటర్నల్ మార్కులు 20 విద్యార్థులకు ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు మార్కులు ఎలా వేశాదని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విద్యార్థుల రైటింగ్ రికార్డుల నిర్వహణ.స్లిప్ టెస్టలో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఇతరత్రా అంశాలను పరిగణలోకి తీసుకవని వేసిన ఇంటర్నల్ మార్కులు కరెస్ట్ ఆనే విషయాలను ప్రత్యేక బృందం కొనసాగుతుందని పేర్కొన్నారు.పరిశీలన అనంతరం ఇంటర్నల్ మార్కులను ఆన్లైన్ చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామ సమైక్య భవనం కోసం భూ దానం..

**–భూ దాత ను అభినందించిన గ్రామస్తులు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
స్వయం సహాయక మహిళా సంఘాలకు గ్రామాల్లో ప్రత్యేక భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సంబంధిత అధికారులకు గ్రామ సమైక్య భవనాలకు స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో భాగంగా గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయో అధికారులు వెతుకులాట ప్రారంభించారు. ప్రభుత్వ భూముల లేని చోట గ్రామాల్లో భూదాతలను సంప్రదించాలన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం, రాజాపురం గ్రామంలో ఒక రైతు గ్రామ సమైక్య భవనానికి స్థల దానం చేశారు. రాజాపురం (నర్సాపురం) గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం భీమిరెడ్డి కేశవరెడ్డి వీర వెంకమ్మ దంపతులు సర్పంచ్ నీల కు 200 గజాల స్థల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేశవరెడ్డి చిన్న కుమారుడు కీర్తిశేషులు మల్లారెడ్డి పేరు మీదగా స్థలాన్ని దానం చేశారని, మల్లారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి ప్రోత్సాహంతో ఇచ్చారన్నారు. ఆ భవనానికి మల్లారెడ్డి భవనంగా నామకరణం చేసే విధంగా ఇష్టపూర్వకంగా అందజేశారు. మహిళల సౌలభ్యం కోసం గ్రామంలో సమైక్య భవనానికి స్థల దానం చేసిన కుటుంబాన్ని గ్రామస్తులు అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకొని మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలకు స్థల దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఐకెపి సిసి రాయల జ్యోతి, గ్రామ పెద్దలు గణపతి రెడ్డి, బన్నె చెన్నారావు, వెంకటరెడ్డి, వివోఏ పుల్లూరు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి

**-ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ**



కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఈ నెల 11వ తేదీన జరగబోయే తరుణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ సూచించారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో డిఎస్పీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో రూ 34వేలు విలువగల 40 లీటర్ల మద్యాన్ని, రూ 2,లక్షల 70,వేలు విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. 33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా, 45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా మద్యం, నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ సిఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డిపిఓను కలిసిన ఉప సర్పంచ్ గాండ్ల



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా పంచాయతీ అధికారిని బి.అనూషను మణుగూరు మండలంలోని సమితిసింగారం మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. సమితి సింగారం గ్రామపంచాయతీ యొక్క పనితీరుపై ఆమెతో కొద్దిసేపు ముచ్చటించారు.

## పోలుమూరి ధనలక్ష్మి" గెలుపు కై ఇంటింటి ప్రచారం

**- మన డివిజన్ అభివృద్ధి " సీపీఐ " తోనే సాధ్యం**

**- 24 వ డివిజన్ సీపీఐ అభ్యర్థి పోలుమూరి ధనలక్ష్మి**

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 24వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోలుమూరి ధనలక్ష్మి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 24వ డివిజన్లో సిపిఐ పార్టీ నాయకులు విస్తృతంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ గంధం, పసుపు కుంకుమ దిద్దుతూ మహిళలకి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, నిత్యం ప్రజలలో ఉండే నాయకులను గెలిపించుకోవాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 24వ డివిజన్ అభ్యర్థి పోలుమూరి ధనలక్ష్మి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు దుర్గ్యాల సుధాకర్, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు బానోత్ శాంతి, స్థానిక నాయకులు దుర్గ రాశి లక్ష్మీ, బాబు క్యాంప్ ఉపాసర్పంచ్ పోలమూరు శ్రీను, సిరాజుద్దీన్, కిష్టాఫర్, జక్కుల నాగమణి , చక్రి, రూప, సింధు నాగరాజు ,స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.



## గిరిజన గ్రామాల రహదారులకు మరమ్మత్తులు

**-సర్పంచ్ మోకాళ్ళ శేఖర్**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని రామంజిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ శేఖర్ గెలిచిన నెలల వ్యవధిలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతూ తునికిబండల,పలు గిరిజన గ్రామాలకు గ్రావెల్ రోడ్లు పోస్తూ ముమ్మరంగా మరమ్మత్తులు చేపడుతున్నారు.

## ఎమ్మెల్యేకు శివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ చైర్మన్ మల్లెల



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్). మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 14 నుండి 16 వరకు జరిగే మహాశివరాత్రి మహోత్సవ జాతరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, మేనేజర్ పాకల వెంకటరమణ సోమవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను గడుగులపల్లిలోని స్వగృహంలో కలిసి జాతర తొలి ఆహ్వాన కరపత్రికను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో 15వ తారీకు రాత్రి 10 గంటలకు జరిగే శివపార్వతుల కళ్యాణానికి కుటుంబ సమేతంగా విచ్చేయాలని ఎమ్మెల్యే ను ఆహ్వానించారు. వారి వెంట పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అక్రిడికేషన్ కార్డులు అన్ని మీడియాకులలకు వర్తింప చేయాలి

**-తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శి పగడాల రామ్ రెడ్డి.**



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ఇచ్చే అక్రిడికేషన్ కార్డుల విషయంలో తారతమ్యం లేకుండా గతంలో మాదిరిగా ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జర్నలిస్ట్ ని చిన్నచూపు చూడమని కడుపులో పెట్టుకొని చెప్తామని చెప్పిన మాట ప్రకారం అందరికీ వర్తింపు వచ్చేలా అక్రిడికేషన్ విధానం ఉండాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల రామ్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రులు పగలు తేడా లేకుండా వార్తలు సేకరణ కోసం తమ ప్రాణాలను కూడా పణంగా పెట్టి తిరిగే విలేకరులకు ఇచ్చే అక్రిడికేషన్ కార్డుల విషయంలో గతంలో అనుసరించిన విధానాన్ని అవలంబించాలని లేనిపక్షంలో దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని దీనిలో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 99 టీవీ 999 జర్నలిస్ట్ కె.వి.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ను ఢీకొన్నద్విచక్ర వాహనం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వాపురం మండలం సర్వయాపాడు బంజర్ గ్రామానికి చెందిన వజ్జ ప్రవీణ్ పాల్వంచ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, పాల్వంచ నుండి బి టి పి ఎస్ ప్లాంట్ వైపు వెళ్తున్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. రెండు కాళ్లు విరగడంతో పాటు బొటనవేలు తెగిపడిపోయింది. తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అవుతూ మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు. అక్కడి స్థానికులు వెంటనే స్పందించి సమీప ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌కు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రవీణ్ హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు.

## ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ. సర్పంచ్

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని మేలమడుగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కూలీలకు పనిముట్లు స్థానిక సర్పంచ్ ఇర్ప. విజయ, ఉప సర్పంచ్ ఈ సం .శ్రీనివాసరావు లు సోమవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. కూలీలకు గడ్డపార ,బొచ్చలు ,పారా అందజేసి అనంతరం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూలీలకు కల్పించిన ,ఉపాధి హామీ పథకం మంచి పథకం అన్నారు. కూలీలు సమయానికి పని ప్రదేశానికి వెళ్లి, దినసరి కూలిపడేటట్లు పనిచేయాలని కోరారు. పనులు సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం కేటాయించిన రోజులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరు..

-అధికార పార్టీపై ప్రజల ఆగ్రహం !
- అశ్వారావుపేటలో 'రింగ్ రోడ్డు' రాజకీయం రివర్స్ అవుతుందా?
-వాగ్దానాలు బోగస్.. పనులు శూన్యం
- పాలకులను నిలదీస్తున్న అశ్వారావుపేట జనం!
-ఇళ్ల పట్టాల హామీలు మాకా? నాయకులను ప్రశ్నిస్తున్న బాధితులు.
-బీఆర్ఎస్ పునాదులపై కాంగ్రెస్ రిబ్బన్ కటింగులా?
-పదవుల కోసమే అభివృద్ధి గుర్తొచ్చిందా?
-అశ్వారావుపేట మున్సిపల్ వార్:
-దుమ్ము-ధూళి' నేతల పాలిట శాపంగా మారుతుందా?
-దళారీ శక్తులకు చరమగీతం పాడుదాం
-ఏకమౌతున్న అశ్వారావుపేట ఓటర్లు.





అశ్వారావుపేటఆర్‌సి, సూర్య (మేజన్ న్యూస్)– మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో అశ్వారావుపేటలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రచార హోరు ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, అధికార పార్టీ నాయకుల తీరుపై సామాన్య ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 30 ఏళ్లుగా తెరచాటు రాజకీయం చేసిన వారే ఇప్పుడు పీఠం కోసం వస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**–తెరచాటు పాలన నుండి మున్సిపల్ పీఠం వైపు..**

గత మూడు దశాబ్దాలుగా నియోజకవర్గ రాజకీయాలను శాసిస్తూ, అధికార యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్న వ్యక్తులు ఇప్పుడు ప్రత్యక్షంగా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూడటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలను అడ్డు పెట్టుకొని సామాన్యుల హక్కులను హరించడమే కాకుండా, వారిని ఇబ్బందులకు గురి చేశారని ప్రజలు వాపోతున్నారు. తమ స్వప్రయోజనాల కోసం గతంలో అర్హత లేని వారిని సర్పంచులుగా చేసి పబ్బం గడుపుకున్నారని ఆరోపిస్తున్నారు.

**–కూల్చివేతల చరిత్ర.. ఇళ్ల పట్టాల ప్రగల్భాలు!**

నారాయణరావు ఎస్టేట్ పేరుతో 25 ఏళ్ల కల నెరవేరుస్తామని చెప్పి, తీరా పేదలు ఇళ్లు కట్టుకున్నాక నోటీసులు కూడా ఇవ్వకుండా జెసిబిలతో ఇళ్లను నేలమట్టం చేసిన చరిత్రను ప్రజలు గుర్తు చేస్తున్నారు. రింగ్ రోడ్డు ప్రాంతంలో దళితులు, ముస్లింలు మరియు చిన్నపాటి కార్మికులను ఇబ్బందులకు గురిచేసి, ఇప్పుడు మళ్ళీ ఎన్నికల కోసం 4,000 మందికి శాశ్వత భవనాలు కట్టిస్తామంటూ ప్రగల్భాలు పలకడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి.

**–నిధుల గోల్‌మాల్‌పై నిలదీత**

గతంలో దొంతుకుంట చెరువు మినీ ట్యాంక్ బండ్ పేరుతో రెండు కోట్ల రూపాయల నిధులు కాజేసిన సంగతిని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ అదే రింగుబడ్డుకు మరో ఐదు కోట్లు అంటూ కొత్త హామీలతో ముందుకు రావడం మోసపూరితమని స్థానికులు మండిపడుతున్నారు. "సేవ్ అశ్వారావుపేట" అని ప్రజలు ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి కల్పించిన నేతలు, ఇప్పుడు అభివృద్ధికి 45 కోట్లు ఖర్చు చేస్తామనడం నమ్మశక్యంగా లేదని అంటున్నారు.

**–అభివృద్ధి క్రెడిట్ అంతా బిఆర్ఎస్ దే**

ప్రస్తుతం అశ్వారావుపేటలో కనిపిస్తున్న ప్రధాన అభివృద్ధి పనులన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగినవేనని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. సెంట్రల్ లైటింగ్, 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఆర్టీవో ఆఫీస్ వంటివన్నీ బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని, ఆ పునాదులపై ఇప్పుడు రిబ్బన్ కటింగ్ చేస్తూ మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**–ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధం!**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక కూడా కనీసం రింగ్ రోడ్డులో పేరుకుపోయిన దుమ్ము, ధూళిని తొలగించే ఆలోచన చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు లేని అభివృద్ధి ధ్యాస ఇప్పుడు పదవుల కోసమే గుర్తొచ్చిందా అని నిలదీస్తున్నారు. ఇటువంటి దోపిడీ శక్తులకు, దళారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఓటు వేసి, అశ్వారావుపేటను అభివృద్ధి పథంలో నడిపించే వారికే విజయాన్ని అందించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బీసీ, ఎస్సీ అభ్యర్థుల గెలుపు కోసం మడత విస్తృత ప్రచారం





ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –రాష్ట్ర బీసీ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ఇల్లందు మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బీసీ, ఎస్సీ అభ్యర్థుల గెలుపు కోసం సోమవారం నాడు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎనిమిదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రేఖ స్వరూప, 11వ వార్డులో టిఆర్ఎస్ బలపరిచిన దండు సారయ్య (సారిక), రెండో వార్డ్ లో కాంగ్రెస్ బలపరిచిన బీసీ అభ్యర్థిని దొడ్డ కిరణ్ మిత్ర, 21వ వార్డులో కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేస్తున్న ఎస్సీ అభ్యర్థిని చెనగారపు శృతి, అదేవిధంగా 22వ వార్డులో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న కర్లపాటి కిరణ్ ల గెలుపు కోసం ఆ యావార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రభుత్వాలు సముచిత అవకాశాలు కల్పించాలని కోరారు. ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలు, వినతి పత్రాల మేరకు కొన్ని ప్రాంతాల్లో బీసీలకు న్యాయం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎదిరించే సత్తా గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులను గెలిపించేందుకు తాము కంకణం కట్టుకున్నామని అన్నారు. తాము చేస్తున్న పోరాట ఫలితంగా కొన్ని ప్రాంతాల్లో బీసీలకు సముచిత న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బీసీ జేఏసీ నాయకులు దండు రామచందర్, కోటగిరి రాజేందర్,బాణాల శ్రీనివాస్, భోగా నందకిషోర్, రేఖ రవిశంకర్, స్వామి నాయక్, శనిగారపు లక్ష్మణ్, శ్రీనివాస్, ఊస కోయిల రాజేశ్వరరావు, మునాఫ్, కోడి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**–సమ్మె గోడ పత్రికను విడుదల చేసిన బానోత్ ధర్మా**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు సంఘం సిపిఐ మాస్ లైన్ ప్రజాపందా నాయకులు బానోత్ ధర్మా పిలుపునిచ్చారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంభందించిన గోడ పత్రికను సోమవారం మండలంలోని అన్నారుపాడు గ్రామంలో ధర్మా విడుదల చేసారు.ఈ సందర్భంగా ధర్మా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని,ఈ విధానాల వల్ల దేశ ప్రజలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కార్మికులు దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులపై పని భారం మోపి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు.రైతాంగాన్ని అన్ని రకాల ఆదుకుంటామన్న ప్రధాని మాట తప్పి నూతన వ్యవసాయ చట్టాన్ని తెచ్చి వ్యవసాయన్ని హరించే విధంగా ప్రైవేటు పెట్టుబడిదారుల చేతులకి ధారదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ విధానాల వల్ల రైతులకు పెను ప్రమాదం పొంచిఉందన్నారు.దేశవ్యాప్త ఉద్యమాల ఫలితంగా వ్యవసాయ కూలీలకు పని కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వీబి రామ్ జీ గా మార్చి జాతీ పితకు గౌరవం ఇవ్వకుండా చేయాలను చూడడం అవివేకమని ధర్మా పేర్కొన్నారు.దేశ స్వతంత్రం కొరకు పనిచేసిన మహనీయులను కించపరిచే విధంగా ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు.సంఘటిత అసంఘటిత కార్మికులు, రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టిన ప్రధాని స్వప్రయోజనాల కొరకు పెట్టుబడిదారీ విధానాలను ముందుకు తీసుకొస్తూ కార్పొరేట్ శక్తులను బలోపేతం చేస్తూ దేశ సంపదనను దోచి పెట్టే విధంగా ఉన్నాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని,అన్ని వర్గాల ప్రజలు సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని బానోత్ ధర్మా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల నాయకులు అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల నాయకులు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ మండల నాయకులు బానోతు ధనవంతురావు, తోటకూరి నరేష్, బి సేవియా, బానోతు వీరు, బాదావత్ హీరాలాల్, జగమల్, బీధర్మ, వీరన్న, హనుమంతరావు, నాగులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉంటుంది

**-మండల తహసిల్దార్ ధని యాల వెంకటేశ్వర్లు..**





భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్) జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు (06) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పెండేల రాజు గెలుపు ఖాయం





**-పేదల కోసం సొంత మేనిఫెస్టో ఏర్పాటు**

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -స్థానిక 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెండేల రాజు గెలుపు ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజు సోదరుడైన పెండేల హరికృష్ణ గత పదేళ్లుగా పట్టణంలోని పేద ప్రజలకు వెన్నంటి ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా వెళ్లి ఆర్థికంగా ఆదుకునేవారు. అభ్యర్థి పెండ్యాల రాజు కూడా తాను ఏర్పరచుకున్న సొంత మేనిఫెస్టో ప్రకారం అర్హులైన ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ కి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు, పేద గర్భిణీ స్త్రీలకు ప్రసూతి ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, అదేవిధంగా వార్డులో ఎవరైనా పేదవారు చనిపోతే దహన సంస్కారాల కోసం రూ. 5 ఇవ్వడానికి సిద్ధపడ్డారు. అయితే వార్డులో అధిక శాతం పేద ప్రజలు ఉండటం మూలంగా పెండిల రాజు ఏర్పాటుచేసిన మేనిఫెస్టో ఆకర్షణీయంగా మారింది. రాజును గెలిపిస్తే తమ కష్టాలు గట్టెకుతాయన్న ఆశ కూడా వారిలో కలిగింది. ఈ సందర్భంగా పెండేల రాజు, హరికృష్ణ మాట్లాడుతూ వార్డులో గెలిస్తే మౌలిక సౌకర్యాలను తీరుస్తామని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఐదేళ్లు ప్రజాసేవలో నిమగ్నమై ఉంటామని అన్నారు. ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు.

# గెలుపు రేస్ లో 14వ డివిజన్ సీపీఐ అభ్యర్థి "కూరపాటి సుధాకర్"

**- మన డివిజన్ అభివృద్ధి "సీపీఐ" తోనే సాధ్యం**
**- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం**
**- కార్పోరేషన్ తొలివిజయం మనదే కావాలి**
**- 14వ డివిజన్ సీపీఐ అభ్యర్థి "కూరపాటి సుధాకర్"**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - సీపీఐ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం సీపీఐ తోనే సాధ్యమమని, గెలుపురెస్ లో తానే ఉన్నానని, 14వ డివిజన్ నుండి పోటీచేస్తున్న సీపీఐ అభ్యర్థి కూరపతి సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ఇంటింటికి ముమ్మరంగా తిరుగుతూ ప్రజలకు చేయబోతున్న అభివృద్ధి ని వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి లో 14వ డివిజన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి ని చేసే తమను గెలిపించాలని తద్వారా డివిజన్ అభివృద్ధి సులభమవుతుందని అన్నారు. ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు సహకారం, అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రత్యేక నిధులతో అభివృద్ధి కి బాటలు వేస్తామన్నారు. ప్రతి వీధికి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులు, వీధి లైట్లు, తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం, పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, యువతకు నైపుణ్య శిక్షణ, మహిళల భద్రతకు బాధ్యత గా పనిచేస్తానన్నారు. కార్పొరేటర్ అంటే ఉద్యోగం లా కాకుండా, సేవకుడిగా ఉంటానని హామీ ఇచ్చారు. నిజాయితీకి, అభివృద్ధికి ఓటు వేయాలని, మీ ఒక్క ఓటుతో మన వీధి, డివిజన్, మారుతుందని తద్వారా మన, మన పిల్లల భవిష్యత్తు మారుతుందని స్పష్టం చేసారు. విద్యానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా శాంతి శ్రీ పాల్గొని 14వ డివిజన్ అభ్యర్థి కూరపాటి సుధాకర్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిట్ట నాగమణి కుటుంబానికి దొండపాటి వాసు చేయూత

-75 కేజీల బియ్యం అందించిన దొండపాటి శీనన్న యువసేన నాయకులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- జూలూరుపాడు గ్రామ పరిధిలోని న్యూ కాలనీకి చెందిన నిట్ట నాగమణి ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు)ఆర్థిక చేయూతనందించారు. నిట్ట నాగమణి కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యాన్ని దొండపాటి శీనన్న యువసేన ద్వారా పంపించారు. శీనన్న యువసేన నాయకులు కల్లోజి దినేష్, సముద్రాల పవన్,ఉదయ్ లు సోమవారం బియ్యాన్ని అందచేసారు. బాధిత కుటుంబానికి సహకారం అందించిన దొండపాటి వాసు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగు వీరస్వామి,కాతిరాజు శివకృష్ణ,పనితి జగన్నాథం,గతం కాంతారావు, పప్పుల రాము,కల్లోజి జానేష్,కాశీ మల్ల చరణ్,గంపల రవితేజ,నేతకాని కిరణ్,దేవరకొండ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# మోసపోతే గోసపడ్తారు

**-పనిచేసే తనకు అవకాశం ఇవ్వండి**
**- మన డివిజన్ అభివృద్ధి " బిఆర్ఎస్ " తోనే సాధ్యం**
**- 19 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మనోజ్ కుమార్**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - ఒకసారి ఆలోచన చేయండి.. రేపే మన భవిష్యత్తును మనం నిర్ణయించుకునే సమయం, ఆంధ్ర పాలకుల నుండి అలుపెరగని పోరాటం చేసి, ప్రాణాలను ఫణంగా పెట్టి తెచ్చిన తెలంగాణను, పదేళ్లు అభివృద్ధి బాటలో నడిపించింది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే... కానీ నేడు మాయ మాటలతో మోసపూరిత 420 వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ, నేడు రైతులను నట్టేట ముంచి స్కామ్ లతో కాలం గడుపుతున్న పార్టీ కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో సైతం అదే తప్పుడు వాగ్దానాలతో డివిజన్లో గెలవాలనే ప్రయత్నం చేస్తున్నారు. డబ్బు, మద్యం ను ఓటర్లకు ఎరగా చూపి అధికారం దక్కించుకోవాలని, విఫలయత్నం చేస్తున్న సంగతి మనందరికీ విధితమే. మన డివిజన్ అభివృద్ధి మాత్రమే ఎజెండాగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, స్థానికుడిగా, తనను గెలిపించడం ద్వారా కార్పొరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమమని 19వ డివిజన్ నుండి పోటీచేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మనోజ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ఇంటింటికి ముమ్మరంగా తిరుగుతూ ప్రజలకు చేయబోతున్న అభివృద్ధి ని వివరిస్తూ, గత పాలకుల వైఫల్యాలని ఎండకడుతూ స్థానికుడిగా, అందుబాటులో ఉండే వ్యక్తిగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి లో 19వ డివిజన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి ని చేసే తనను గెలిపించాలని తద్వారా డివిజన్ అభివృద్ధి సులభమవుతుందన్నారు. ప్రతి వీధికి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులు, వీధి లైట్లు, తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం, పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, యువతకు నైపుణ్య శిక్షణ, మహిళల భద్రతకు బాధ్యత గా పనిచేస్తానన్నారు. నిజాయితీకి, అభివృద్ధికి ఓటు వేయాలని, మీ ఒక్క ఓటుతో మన వీధి, డివిజన్, మారుతుందని తద్వారా మన, మన పిల్లల భవిష్యత్తు మారుతుందని స్పష్టం చేసారు. ఈసారి అవకాశం ఇవ్వండి. మీ సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్ణ, షమీమ్, ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీకాంత్, లచ్చిరాం, టార్జాన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట పోలీసుల లాంగ్ మార్చ్

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య రోడ్లు, చౌరస్తలు, ఓటర్ల దట్టమైన ప్రాంతాల్లో లాగ్ మార్చ్‌ను అశ్వరావుపేట పోలీసులు న సోమవారం సాయంత్రం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శాంతి, భద్రతల పరిరక్షణకు ఎటువంటి అఘాతం కలగకుండా పోలీసులు ప్రజలకు సహకరణ కోరుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడం, ప్రజల్లో భయం తగ్గించి ఓటు హక్కు స్వేచ్ఛాయుతంగా వాడుకోవాలని ప్రోత్సహించడం లక్ష్యమని మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డుల్లో ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రభావవంతంగా జరిగింది స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు ఈ చర్యను స్వాగతించారు. అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి కాపాడటానికే ఫ్లాగ్ మార్చ్. ప్రజల సహకారంతో పగడ్బంధిగా ఎన్నికలు ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ హెచ్ ఓ యయాతి రాజు, అడిషనల్ ఎస్సై అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రైస్తవుల ఐక్యత రక్షణ సువార్త సభలను విజయవంతం చేయాలి

**-రెండు రోజులపాటు ప్రత్యేక ఆరాధన స్వస్థత ప్రార్థనలు**

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఆళ్లపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో మండల కేంద్రంలోని శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆర్సిఎం చర్చి ప్రక్కన ఫిబ్రవరి శనివారం14,15 రెండు రోజులపాటుగా క్రైస్తవులు ఐక్యత రక్షణ సువార్త సభలను నిర్వహించడం జరుగుతుందని, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పరమ అశోక్, డేవిడ్ వసంతరావు, ఆంధ్రయ్య, జయకుమార్ ఇమ్మానుయేల్, ప్రభాకర్, ఆర్సియం చర్చ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసు ప్రసాద్, అరుణ్ తెలిపారు. ఈ ప్రత్యేక సువార్త ప్రార్థనలకు ముఖ్యఅతిథులుగా దైవజనులు విశాఖపట్నం నుండి గుడ్ మార్నింగ్ హోలీ స్పిరిట్ ప్రే టీమ్ వారిచే ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు, ఆరాధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులకు, ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని అందించనున్నారని తెలిపారు. మండల కేంద్రంలో 2 రోజుల పాటుగా ఆధ్యాత్మిక రక్షణ సువార్త సభకు12 పంచాయతీలో, 44 గ్రామాల్లోని క్రైస్తవ భక్తులు, విశ్వాసులు జరిగే ఈరక్షణ సువార్త సభలకు అధిక సంఖ్యలో భక్తులు విశ్వాసులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏసేపు, సత్యం, రామ్మూర్తి, జాన్ విక్టర్, ప్రభుదాస్, పాల్రాజ్, రామ్మూర్తి, కృపావతి, కోర్నెలి, జానుబాబు, శ్రీనివాసరావుపాల్, జాన్ విక్టర్,ఆర్ కొర్నేలీ, సామ్యూల్, కుర్నేలి, కృపాశేఖర్ సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం తదితరులు పాల్గొననున్నారని తెలిపారు.



## రాజకీయ నాయకుడు కానుంచి సర్పంచ్ గా ప్రస్థానం

**-మాజీ ఎంపిటిసి సుధీర్**



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మోకాళ్ళ వారి వంశ కుటుంబ సభ్యుల ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ ముసలమ్మ తల్లి దేవుడి సన్నిధి ప్రాంగణంలో రామంజిగూడెం సర్పంచ్ మోకాళ్ళ శేఖర్ రాజకీయ నాయకుడిగా ప్రస్తావనం పొంది సర్పంచ్ గా గెలుపుపొందినందుకు మోకాళ్ళ సమ్మయ్య,వెంకన్న, సారయ్య,వెంకటేష్ మాజీ ఎంపిటిసి సుధీర్ తదితరులు పట్టు శాలువతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తలపతి మహేందర్,సూరయ్య వంశ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న టిపిసిసి సోషల్ మీడియా తెలంగాణ స్టేట్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి

**-ఘనంగా స్వాగతం పలికిన చిశితి రాల అరుణ్ రాజ్.. ఎడారి ప్రదీప్..**



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-కర్మంఘాట్ టెంపుల్ బోర్డు మెంబెర్,టీపీసీసీ సోషల్ మీడియా తెలంగాణ స్టేట్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్,భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యదమకంటి సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.. సోమవారం బద్రాచలం విచ్చేసిన విష్ణువర్ధన్ రెడ్డిని ఆలయం మర్యాదలతో అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## పలుపాఠశాలలలోఎస్ఎస్ సి విద్యార్థుల పరిశీలన.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలో పలు పాఠశాలల లోఎస్ ఎస్ సి విద్యార్థులను ఉపాధ్యాయ మానిటరింగ్ టీమ్ పరిశీలించినట్లు సోమవారం తెలిపారు. మండల పరిధిలోని పాఠశాలల్లో ఎస్ఎస్ సివిద్యార్థుల ఎఫ్ ఏ నోట్ బుక్ ల పరిశీలన కోసం ,ఏర్పాటు చేసిన మానిటరింగ్ టీమ్ టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముత్యాలంపాడు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, టేకులపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు. ఈ టీమ్ లో ఎం. మోహన్ రావు,ఎం. రవీందర్, టి. హైమవతి,కె. దేవ సింగ్, జి .కిషోర్, ఏ. శంకర్, జి శ్రీనివాస్,సభ్యులు గా ఉన్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి. జగన్ టేకులపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల లో జరుగుతున్న మానిటరింగ్ నకు హాజరైనట్లు తెలిపారు. ఎస్ఎస్ సి .విద్యార్థులకు 20 మార్కులకు గాను మానిటరింగ్ టీం విద్యార్థుల ఎఫ్ఏ నోట్ బుక్ లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నోటుబుక్కుల ఆధారంగా మార్కులు విద్యార్థులకు ఇవ్వబడునని తెలిపారు.



# అశ్వరావుపేటలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం

- హోరెత్తిన బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ
-అశ్వరావుపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం
-ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు.. అర్హులందరికీ ఇళ్లు
-వార్డు వార్డునా బ్రహ్మరథం.. మహిళా ఓటర్ల ఆశీస్సులతో దూసుకుపోతున్న నాగశేషపద్మ
-వైద్యం, విద్య, మౌలిక వసతులే నా అజెండా..
-మున్సిపాలిటీ దశ మార్చే బాధ్యత నాదే
- బీఆర్ఎస్ అభ్యర్థిని నాగశేషపద్మ







అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజన్ న్యూస్)- అశ్వరావుపేట మున్సిపాలిటీలో గత పది రోజులుగా సాగుతున్న ఎన్నికల రణరంగం సోమవారంతో ముగిసింది. అధికార, ప్రతిపక్ష పార్టీల విమర్శలు, ప్రతివిమర్శలతో వేడెక్కిన రాజకీయ వాతావరణం ప్రచార ఆఖరి రోజున పరాకాష్టకు చేరుకుంది. అభ్యర్థులందరూ తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు చివరి నిమిషం వరకు శ్రమించారు. పట్టణ వీధులన్నీ జెండాలు, ప్లకార్డులు మరియు పార్టీ నినాదాలతో సందడిగా మారాయి.

**-మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేతృత్వంలో విజయ గర్జన**

ముగింపు ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ భారీ శక్తి ప్రదర్శన నిర్వహించింది. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ల గుండా వందలాది బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. పట్టణ ప్రగతి కేవలం కారు గుర్తుతోనే సాధ్యమని, అభివృద్ధి కొనసాగాలంటే తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విన్నవించారు.

**-వార్డు వార్డునా తిరుగుతూ ఓటర్ల ఆశీస్సులు కోరిన కాసాని నాగశేషపద్మ**

బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్పర్సన్ అభ్యర్థిని కాసాని నాగశేషపద్మ సోమవారం ఉదయం నుంచే ప్రచారంలో నిమగ్నమయ్యారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటిస్తూ, ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్ల ఆశీస్సులు తీసుకున్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పదేళ్లలో జరిగిన మార్పును గమనించాలని, రాబోయే రోజుల్లో పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు.

**-ప్రజా సంక్షేమమే లక్ష్యం: నాగశేషపద్మ ప్రధాన ఎన్నికల హామీలు**

ప్రచారంలో భాగంగా కాసాని నాగశేషపద్మ ప్రజలకు పలు కీలక వాగ్దానాలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే విద్యార్థుల కోసం మూతపడిన హాస్టళ్లను పునరుద్ధరిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మరియు డబుల్ బెడ్రూం



ఇళ్లు అందేలా చూస్తానని గట్టిగా చెప్పారు. తాగునీటి ఎద్దడి లేకుండా చేయడం మరియు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం తన ప్రాధాన్యతని ఆమె వివరించారు.

**-పోలింగ్ కేంద్రాల వద్దకు భారీగా తరలిరావాలని పిలుపు**

ప్రచారం ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి పోలింగ్ పైనే ఉంది. ప్రచార ముగింపు సభలో నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యకర్తలు కూడా పోలింగ్ రోజున సమన్వయంతో పనిచేసి ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ప్రచారం ముగియడంతో పోలీసులు కూడా పట్టణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# గతంలో చేసిన అభివృద్దే మా బలం " మోరె రూప"

- స్వంత ఖర్చులతో వార్డు అభివృద్ధి కి దోహదపడ్డాం.
- ప్రజలే మా బలగం.. చేసిన అభివృద్దే మా బలం
- కార్పోరేషన్ లో ఇండిపెండెంట్ గా విజయం సాధిస్తాం.
- 17వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి "మోరె రూప"





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -ఆలోచన చేయండి... చేసిన అభివృద్ధిని గుర్తించండి... గతంలో వార్డును అభివృద్ధి చేసిన ఘనత మాకు మాత్రమే దక్కుతుంది. ఇక ముందుకుడా డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలంటే డివిజన్ పై, ఇక్కడి ప్రజలపై, వారి స్థితి గతుల పై పూర్తి అవగాహన, డివిజన్ సమస్యల పరిష్కారానికై స్పష్టత ఉన్నవారిగా ఇక్కడి అభివృద్ధి మాతో మాత్రమే సాధ్యమవుతుందని మోరె రూప ధీమా వ్యక్తం చేశారు. 17వ డివిజన్ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో ఇండిపెండెంట్ అభ్యర్థి గా "ఏసీ గుర్తు" పై పోటి చేస్తు... గెలుపే లక్ష్యంగా, మొక్కవోని విశ్వాసం తో, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నట్లు "మోరె రూప" ధీమా వ్యక్తం చేశారు. సోమవారం చివరి రోజు కావడంతో "ఏసీ" గుర్తుపై ఓటు వేసి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఫిన్షన్లు, ఇతరత్రా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విన్నారు. వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యం మని, 17వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు శ్రామిస్తానని స్పష్టం చేశారు. స్థానికంగా ఉంటూ..ప్రజల సమస్యలు తమసమస్యలు గా భావించి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే తమ కుటుంబాన్ని గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా "ఏసీ గుర్తు" పై ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రేరేపిత టోకెన్ సమ్మెను వ్యతిరేకించండి

**- 12వ తేదీ జరిగే సమ్మెకు బిఎంఎస్ దూరం**
**- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ నేత “ ఇనపనూరి”**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగును ఒక్కరోజు టోకెన్ సమ్మె రాజకీయ ప్రేరేపితమైందని, ఆ సమ్మెను కార్మిక వర్గం వ్యతిరేకించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కాంటాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనుపూరు నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బి ఎం ఎస్ ప్రధాన కార్యాలయంనందు కేంద్ర ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈనెల 12వ తారీకు న జరపతపెట్టిన దేశ వ్యాప్త టోకెన్ సమ్మె రాజకీయ ప్రేరేపితమేనని దీన్ని అందరూ వ్యతిరేకించాలని పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నాయని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చాయని తెలిపారు. కానీ ఈ విషయం సింగరేణి యాజమాన్యం పరిధిలోని లేని అంశాలని కార్మికులందరూ తెలుసుకొని విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్లుగా రూపుదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటిలో వేతనాల కోడ్ 2019 సామాజిక భద్రత కోడ్ 2020లను బిఎంఎస్ స్వాగతించిందని పేర్కొన్నారు. ఈ కోడ్ల ద్వారా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన హక్కు, గిగ్, ప్లాట్ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు.ఇతర రెండు కోడ్లైన ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్స్ 2020, ఒక్కపాషనల్ సేఫ్టీ, హెల్త్ అంఫ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్స్ 2020లో కొన్ని సవరణలు అవసరమని పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతున్నప్పటికీ, మరింత లోతుగా చర్చించి వీలైనంత త్వరగా సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజకీయ ప్రయోజనాల కోణంలో కొన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 సమ్మెకు పిలుపునిస్తున్నప్పటికీ, బిఎంఎస్ మాత్రం కార్మికుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అందుకే కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరిచి ఆ సమ్మెలో పాల్గొనరాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, శేష సాయి, సంతోష్ నాయక్, లావుడియా నవీన్ , మాధురి , మానస ,అశ్విని, వెంటేష్, కొమ్మ నాగేశ్వరరావు, విజయ్ , సురేష్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో 56 వ డివిజన్ అభ్యర్థి విస్తృత ప్రచారం

**- ప్రజల ఆదరణతోనే విజయం సాధిస్తా**
**- ప్రచారంలో అడుగడుగునా ఘన స్వాగతం పలికిన మహిళలు**





కొత్తగూడెం సూర్య( మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో 56వ డివిజన్ అభ్యర్థిగా సత్యభామ విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం మాజీ కౌన్సిలర్ సుందర్ రాజుతొ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కాంగ్రెస్ అభ్యర్థిగా చేతి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. డివిజన్ పరిధిలో ప్రతి గల్లీకి వెళ్లిన మహిళలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మాజీ కౌన్సిలర్ సుందర్ రాజు, కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ కౌన్సిలర్ సత్యభామ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులే తమ సోపానంగా ఉంటుందన్నారు. తాము కౌన్సిలర్గా గెలిచిన నాటి నుండి నేటి వరకు వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అంతేగాక మంచినీటి సమస్యను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించామన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించి ప్రజల మన్ననాలను పొందామన్నారు. కార్పొరేషన్కు జరుగుతున్న ఎన్నికల్లో 56 వార్డు అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను అభ్యర్థించారు. ఏ ఇంటికి వెళ్లిన ఆ ఇంట్లోని మహిళలు పసుపు కుంకుమలను అందించి గెలిపిస్తామని హామీ ఇచ్చినట్లు అయింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడుగడుగునా డాక్టర్ బి.ఎస్.రావుకు జననీరాజనం.

**-స్థానికత, డాక్టర్ కావటం భారీ మెజారిటీకి బిఎస్ రావుకు అనుకూల అంశం.**
**- అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామంటున్న ప్రజలు.**





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో పాల్వంచ ఆరవ డివిజన్ ఇందిరా కాలనీ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ బి.ఎస్.రావుకు ప్రచారంలో జనం నీరాజనం పడుతున్నారు. వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మూడు రంగుల జెండా చేత పట్టుకొని 6 వ డివిజన్ నుండి డా: బిఎస్ రావును భారీ మెజారిటీతో గెలిపిస్తామంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి మన ఓటు, హస్తం గుర్తుకే మన ఓటు అంటూ వీధుల్లో వందలాదిమంది కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి, ఊకంటి గోపాలరావు తదితర నాయకులు చేసిన ప్రసంగాలు డాక్టర్ బి.ఎస్.రావు గెలుపుకు చాలా అనుకూలంగా మారాయి. బిఎస్ రావుని గెలిపిస్తే 6వ డివిజన్లో పేద ప్రజలకు అందరికీ ఇల్లు స్థలాలు, పార్కులు డ్రైనేజీలు, వితంతు, వృద్ధుల పెన్షన్లు తప్పకుండా ఇస్తామని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా బిఎస్ రావు మాట్లాడుతూ తాను ప్రజల కోసం, అలాగే ఆరవ డివిజన్ అభివృద్ధి కోసం కృషిచేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. హస్తం గుర్తుపై ఓటర్లంతా తనకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆఖరి రోజు ప్రచారం భారీగా జరిగింది. దీంతో ఆరవ డివిజన్లో డాక్టర్ బి.ఎస్.రావు విజయం ఖాయమన్నట్లుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

# సీపీఐ అభ్యర్థి “మద్దల హరిత” ను గెలిపించండి.

**-మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న**
**-27వ డివిజన్లో సీపీఐ ఇంటింటి ప్రచారం**



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం కార్పొరేషన్, 27వ డివిజన్లో సీపీఐ అద్వర్యంలో తెలుగుదేశం, సీపీఐ పార్టీల మద్దతుతో కార్పొరేటర్ అభ్యర్థి మద్దల హరిత విజయాన్ని కాంక్షిస్తూ చివరి రోజు ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 27వ డివిజన్కు ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న అద్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ అభ్యర్థి మద్దల హరిత ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మహిళలు, యువత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, కంకి--కొడవలి గుర్తుకే మన ఓటు అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావంతురాలైనటువంటి మద్దల హరిత మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ 27 వ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే సీపీఐ పార్టీ అభ్యర్థి ఐన తనను గెలిపించాలని, అవకాశం ఇస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు.సీపీఐ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల కంటే ప్రచారంలో ఓటర్లను ఆకర్షించారు. చివరిరోజు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- రాజకీయాల్లో మార్పులు జరిగితేనే స్థానిక సంస్థలుఅభివృద్ధి చెందుతాయి**
**- బిజెపి అభ్యర్థి సముద్రాల గాయత్రి**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ జరుగుతున్న ఎన్నికలలొ 56వ డివిజన్ నుంచి బిజెపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచానని ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా ఆ పార్టీ అభ్యర్థి సముద్రాల గాయత్రి ప్రజలకు హామీలు ఇస్తూ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ రక్షణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషిలో తాను కూడా ఎంతో కొంత ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగానని పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల్లో ప్రతిసారి ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకోకుండా ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఏ ప్రాంతానికి వెళ్లిన మహిళలు ఎదురేగి గాయత్రికి ఘన స్వాగతం పలుకుతున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్, బీసీ సంఘం నాయకులు ముత్యాల హనుమంతురావు, వాసాల గోపికృష్ణ, 56 వ డివిజన్ బిజెపి ఇన్చార్జి జటంగి కృష్ణలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరచడమే కాకుండా తామందరం అండగా ఉంటామన్న ప్రజలకు ధైర్యం కల్పించినట్లు గా ఉన్నారు. గత వారం రోజులుగా వార్డులో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు మాట్ల వినయ్ కుమార్, మాట్ల భాగ్యరాజ్, సాయి బాబా, రాయమల్లు, హరీష్, భవాని, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



# సహాయం చేయడం ఫ్యాషన్ గా తీసుకోవాలి

**– విద్యాశాఖ అధికారి బాలాజీ.**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన స్వప్నిక రేహ ఫౌండేషన్ సహకారం తో మండలంలోని,రామాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూస్, గౌతంపూర్ హై స్కూల్ మరియు రుద్రంపూర్ హై స్కూల్ యందు గల విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్ డొనేట్ చేయించడమైనది. ఈ సందర్భంగా స్వప్నిక రేహ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాలక్ష్మి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇలా మావంతు సహాయం చేయడం ఎంతో తృప్తిని ఇచ్చిందని, భవిష్యత్తులో వీరికి కావలసినవి మరిన్ని ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తామని, ఇంత చక్కటి అవకాశాన్ని కల్పించిన యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇతరులకు సహాయం చేయడం ఓ పాషన్ గా, అలాగే ఓ బాధ్యతగా మార్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జె బి బాలు, గౌతంపూర్ కాంప్లెక్స్ హెచ్ ఎం రాములు





ఉపాధ్యాయులు అరుణ, చంద్ర శేఖర్, కరీముల్ల, శాంతి శ్రీ, వాలంటీర్ మణికంఠ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోల్ మోడల్ గా తయారు కావాలి



**–జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి**
**– సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభ**

ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –ప్రతి విద్యార్థి రోల్ మోడల్ తయారవుతూ విజయాలు సాధించాలంటే దీక్ష పట్టుదలతో చదవాలని ఇల్లెందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. స్థానిక సాహితీ జూనియర్ కళాశాల లో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభలో ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థికి దిక్సూచి లాంటిదని, జీవితాలను సరి



చేసుకోవలసిన సమయం కూడా ఇదేనని, కాబట్టి లక్ష సాధన తో చదవాలని ఆమె సూచించారు. విద్యార్థులు చెడు మార్గం వైపు వెళ్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, జీవితంలో మాయని మచ్చలుగా మిగిలిపోయి ప్రభుత్వ ఉద్యోగాల్లో అనర్హులుగా మిగిలిపోతారని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనను అలవర్చుకొని తల్లిదండ్రులకు, చదువుతున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. సాహితీ జూనియర్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీ ఉన్నదని, కఠిన శ్రమ చేస్తూ పరిగెత్తితే విజయం తమ వెనుకనే ఉంటుందని అన్నారు. అనంతరం కళాశాల యజమాన్యం తరఫున డైరెక్టర్ నాగిరెడ్డి నిర్మల దంపతులు జడ్జిని శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామలింగేశ్వరరావు, సాహితి డైరెక్టర్లు డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, మాచినేని శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ భారీ చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సుమారు 50 కుటుంబాలు చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. 27వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దెల సుధారాణి "హస్తం గుర్తు" పై భారీ మెజారిటీతో గెలిపించి డివిజన్ అభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లుగా పలువురు తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పెద్దల సహకారం, జిల్లా మంత్రుల అండదండలు, డివిజన్ ప్రజల



ఆశీస్సులతో విజయం దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. తన విజయానికి తోడ్పాటును అందించేందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 27వ డివిజన్ను మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ నెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో "హస్తం గుర్తు"పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలిక యోగసనం జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఆళ్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పూనెం లక్ష్మణ్, కావేరి దంపతుల ముద్దుల కుమార్తె మణుగూరు గురుకులంలో 7 తరగతి చదువుతుంది. ఆమె గిరిజన విద్యార్థిని బాలిక సీఎం కప్ యోగాసనం జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొంది జిల్లాస్థాయి అధికారుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

